# SPORTS ACHIEVEMENTS AT KVS REGIONAL MEET AT HYD APR 2025

- Master M kartikeya sai of lass-10 got 4 Gold medals in 100 mtr run, 110 mtr Hurdles, 400 mtr Hurdles, 4*400 mtr relay and 1 silver in 4*100 mtr relay.
- B.Mohankanth of class 8th got 1 Gold in 4*400 mtr relay, 2 silvers in 800 mtr run& 4*100 mtr relay, 1 Bronze medal in High jump.
- R sai kiran of class 9th got 1 Gold in 4*400 mtr relay, 1 silver in 4*100 mtr relay, 1 Bronze in Discus throw.
- P Lakshith surya of class 10 th got 1 gold in 4*400 mtr relay, 1 silver in 4*100 mtr relay.
- K Bhargav teja of class 12 th got 2 Gold medals in 400 mtr run & Tripple jump, 1 Bronze medal in Long jump.
- Total medals secured-17 17 Gold medals-9 Silvermedals-5 Bronze medals-3

## SPORTS ACHIEVEMENTS

**Sakshi 17 May 25** | **Eenadu 16 May 25**

### అథ్లెటిక్స్‌లో కేవీ విద్యార్థులకు పతకాల పంట

ఉక్కునగరం: స్టీల్‌ప్లాంట్ కేంద్రీయ విద్యాలయం (కేవీ) విద్యార్థులు రీజనల్ అథ్లెటిక్స్ పోటీల్లో పలు పతకాలు గెలుపొందారు. ఇటీవల హైదరాబాద్‌లోని గోల్కొండ కేవీ-2లో 54వ కేవి ప్రాంతీయ అథ్లెటిక్ మీట్ జరిగింది. ఈ పోటీల్లో పాల్గొన్న పాఠశాల 10వ తరగతి విద్యార్థి ఎం. కార్తికేయ సాయి100 మీటర్ల పరుగు, 110 మీటర్ల హర్డిల్స్, 400 మీటర్ల హర్డిల్స్, 400 మీటర్ల రిలే పోటీల్లో నాలుగు బంగారు పతకాలు సాధించాడు. అదే విధంగా 100 మీటర్ల రిలే పోటీల్లో రజత పతకం కూడా సాధించాడు. 8వ తరగతి విద్యార్థి బి. మోహన్‌కాంత్ 400 మీటర్ల రిలే పోటీలో బంగారు పతకం , 800 మీటర్ల పరుగు పోటీలు, 100 మీటర్ల రిలే పోటీల్లో రజత పతకాలు, హై జంప్ పోటీలో కాంస్య పతకం గెలుపొందాడు. 9వ తరగతి విద్యార్థి సాయి కిరణ్ 400 మీటర్ల రిలే పోటీల్లో బంగారు పతకం, 100 మీటర్ల రిలే పోటీల్లో రజత పతకం, డిస్కస్ త్రోలో కాంస్య పతకం సాధించాడు. 10వ తరగతి విద్యార్థి పి. లక్షిత సూర్య 400 మీటర్ల రిలే పోటీలో బంగారు పతకం, 100 మీటర్ల రిలే పోటీలో కాంస్య పతకం గెలుపొందాడు. అదే విధంగా 12వ తరగతి విద్యార్థి కె. భార్గవ్ తేజ 400 మీటర్ల పరుగు, ట్రిపుల్ జంప్‌లో రెండు బంగారు పతకాలు, లాంగ్ జంప్‌లో కాంస్య పతకం సాధించాడు. ఈ సందర్భంగా విజేతలతో పీఈటీ కె.వి.సత్యనారాయణను శుక్రవారం పాఠశాల ప్రిన్సిపాల్ వంశీకృష్ణ అభినందించారు.


పతకాలు సాధించిన కేవీ విద్యార్థులు

### క్రీడల్లో విద్యార్థుల ప్రతిభ

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3)న్యూస్‌టుడే: ఉక్కునగరం కేంద్రీయ విద్యాలయానికి చెందిన నలుగురు విద్యార్థులు గతనెల 28 నుంచి 30 వరకూ హైదరాబాద్‌లో జరిగిన అథ్లెటిక్ మీటలో పలు పతకాలు సాధించారు. ఎం.కార్తికేయసాయి 4 బంగారు పతకాలు, బి.మోహన్‌కాంత్ ఒక బంగారు పతకం, రెండు సిల్వర్, ఒక బ్రాంజ్ పతకం, 9వ తరగతి విద్యార్థి ఆర్.సాయికిరణ్ ఒక బంగారు, ఒక సిల్వర్, ఒక బ్రాంజ్ పతకం, పి. లక్షిత్ సూర్య ఒక బంగారు, ఒక సిల్వర్, 12వ తరగతి విద్యార్థి కె.భార్గవ్ తేజ రెండు బంగారు, ఒక బ్రాంజ్, పతకాలు సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వంశీకృష్ణ వీరిని అభినందించారు.